వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, నవంబరు 23, 2025


HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## త్వరలో కర్ణాటక కేబినెట్‌లో భారీ కుదుపు: కుమారస్వామి

రానున్న రోజుల్లో కర్ణాటక రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటాయని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య అంతర్గత పోరు నడుస్తోందన్న ఊహాగానాల నడుమ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర గందరగోళం నెలకొందని, ఇది త్వరలోనే కీలక మార్పులకు దారితీయొచ్చని ఆయన జోస్యం చెప్పారు. బెంగళూరులో జరిగిన జేడీఎస్ రజతోత్సవ వేడుకల్లో కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. మరికొన్ని నెలల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయి" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక దుర్వినియోగం, అవినీతి, రాజకీయ మోసానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు.

# తెలంగాణ సమాజం చైతన్యవంతమైనది: సిఎం రేవంత్

హైదరాబాద్ నవంబర్ 22 : హైదరాబాద్: తెలంగాణ సమాజం చైతన్యవంతమైన సమాజం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో అందె శ్రీ సంతాప సభకు ఆయన హాజరయ్యారు. రేవంత్‌తో పాటు పలువురు మంత్రులు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులు అని కితాబిచ్చారు. ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, ఆధిపత్యాన్ని సహించలేరని అన్నారు. నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ఎంతో మంది కళాకారులు తమ పాటలతో చైతన్యం కలిగించారని మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని.. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని పేర్కొన్నారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన 'జయజయహే తెలంగాణ' పాట రాశారని కొనియాడారు. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని పేర్కొన్నారు. కానీ.. తెలంగాణ సాకారమైన తర్వాత 'జయజయహే తెలంగాణ' పాట మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు అందెశ్రీ గీతంపై కుట్రలు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రాగానే 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించామని తెలిపారు. ఇవాళ ప్రతి పుస్తకంలో మొదటి పేజీలో 'జయజయహే తెలంగాణ' పాట



కనిపిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమంలో అందరం పాడిన పాట, ప్రజలు మెచ్చిన పాటనే రాష్ట్ర గీతంగా ప్రకటించామని తెలిపారు. అందె శ్రీ, గద్దర్ కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణకు చెందిన 9 మంది కవులను, కళాకారులను గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. 9 మంది కవులు, కళాకారులకు 300 గజాల ఇంటి స్థలం ఇచ్చామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. చదువుల్లోనే కాదు.. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లోనూ ఎస్సీల ప్రాతినిధ్యం పెరగాలని అన్నారు. మంత్రి వర్గంలోనూ ఎస్సీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు



# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

### ::: లొంగిపోయిన 37 మంది

హైదరాబాద్, నవంబర్ 22 : మావోయిస్టులు తెలంగాణలో మరో తీవ్రమైన ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ముందు మొత్తం 37 మంది మావోయిస్టులు శనివారం లొంగుబాటు చేశారు. వీరిలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్, అప్పాసి నారాయణ అలియాస్ రమేష్ వంటి కీలక నేతలు కూడా ఉన్నారు. మావోయిస్టు పార్టీ ప్రభావం తగ్గుతోందని, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే భావన పెరుగుతోందని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ లొంగుబాటు జరిగింది. 37 మందిలో 25మంది మహిళలు, 12 మంది పురుషులు ఉన్నారు. వీరు అజాద్, అప్పాసి నారాయణ (రమేష్) వంటి స్టేట్ కమిటీ నేతలు, అలాగే ఏవోబీ ప్రాంతాల్లో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించినవారు. ఆజాద్‌కు మావోయిస్టు పార్టీలో 25 సంవత్సరాల అనుభవం ఉంది. అతను ఏవోబీ ప్రాంతంలో ఆయుధాలు, రిక్రూట్‌మెంట్, ప్రచార విభాగాల్లో ముఖ్య బాధ్యతలు నిర్వహించాడు. రమేష్ కూడా స్టేట్ కమిటీలో

(మిగతా 2వ పేజీలో)



# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

**హైదరాబాద్, నవంబర్ 22, (వాయిస్ టుడే)**

ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితా 2025 -26 ప్రకారం, లండన్ ఈసారి కూడా ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఈ జాబితాలో న్యూయార్క్ రెండో స్థానంలో ఉంది. వాస్తవానికి, ప్రతి సంవత్సరం ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాను తయారు చేస్తారు, ఇందులో నివసించడానికి, తిరగడానికి, పని చేయడానికి ఏ నగరం ఉత్తమమో చూస్తారు. ఈ నివేదికను రెజోనెన్స్ కన్సల్టెన్సీ %ఇ% ఇప్సోస్ తయారు చేసింది. ఇందులో 10 లక్షలకుపైగా జనాభా కలిగిన 270 కంటే ఎక్కువ నగరాలను మూల్యాంకనం చేస్తారు. దీని తరువాత, ప్లేస్ పవర్ స్కోర్ ఆధారంగా, ప్రపంచంలోని అత్యుత్తమ నగరం ఏంటో తెలుస్తుంది. ఒక నగరాన్ని మంచిది లేదా అత్యుత్తమమైనదిగా ప్రకటించడానికి, దానిని అనేక విధాలుగా పరీక్షిస్తారు. ఈ పాయింట్లలో నగర జీవనశైలి, భద్రత, ఉపాధి అవకాశాలు, విద్య, సంస్కృతి, ఆర్థిక బలం, పర్యావరణం వంటివి ఉన్నాయి. ఈ అన్ని అంశాలను కలిపి ఏ నగరం ఇతరులకన్నా ముందుందో నిర్ణయిస్తారు. ఈ పాయింట్లలో, నగరాన్ని జీవించే సామర్థ్యం ఆధారంగా కూడా చూస్తారు. ఈ పారామీటర్‌లో, నగర రోజువారీ సౌకర్యాలు, పరిశుభ్రత, ట్రాఫిక్, ఆరోగ్య సేవలు, జీవనశైలి ఖర్చు, మౌలిక సదుపాయాలను కూడా చూస్తారు. ఏదైనా నగరం ఈ అన్ని విషయాల్లో మెరుగ్గా ఉంటే, దాని జీవనయోగ్యత స్కోర్ కూడా ఎక్కువగా ఉంటుంది. దీనితోపాటు, జీవించే సామర్థ్యం, ఒక నగరంలో సౌకర్యాలు ఉండటం

(మిగతా 2వ పేజీలో)

## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు

# పాత పద్ధతిలోనే

### జీవో విడుదల, బీసీల మాటేంటి

హైదరాబాద్, నవంబర్ 22 : గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు చేస్తూ శనివారం జీవో రిలీజ్ చేసింది. దాంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేది అధికారికంగా అమలు చేయడం సాధ్యం కాదని తేల్చింది. తెలంగాణ హైకోర్టు రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు, రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే నెలలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని తెలిసిందే.తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం రిజర్వేషన్లపై ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిమితి సుప్రీంకోర్టు


(మిగతా 2వ పేజీలో)



# ఇక తెలంగాణలో ఒడిశా ఫార్ములా

**హైదరాబాద్, నవంబర్ 22, (వాయిస్ టుడే)**

బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ దక్షిణాదిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెంచనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో బలహీనంగా ఉండటంతో బీజేపీ తెలంగాణను తమ విజయానికి గేట్ వే గా మార్చుకోవాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. అందుకోసమే ఇకపై కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రానున్న కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కూడా మంజూరయ్యే అవకాశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పడం విశేషం. అంటే ఇక దక్షిణాదిలో కర్ణాటక తర్వాత తెలంగాణను తమ అడ్డాగా చేసుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. మరో మూడేళ్ల సమయం ఎన్నికలకు ఉండటంతో ఇక నాయకుల పర్యటనలతో తెలంగాణను హోరెత్తించనున్నారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది



స్థానాలు రావడంతో ఇక్కడ అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలు న్నాయని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఎప్పటి నుంచో తెలంగాణపై బీజేపీ నాయకత్వం నజర్ పెట్టినా మొన్నటి ఎన్నికల్లో కొంత సానుకూల వాతావరణం కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అత్యధిక అసెంబ్లీ స్థానాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఒడిశా ఫార్ములాను బీజేపీ ప్రయోగించే అవకాశాలు లేకపోలేదు. ఒడిశాలోనూ తొలుత అక్కడ కాంగ్రెస్ ను బలహీనపర్చింది. తర్వాత నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ను ఓడించి ఒడిశా రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఆ ఫార్ములా రివర్స్ లో చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే రెండుసార్లు అధికారాన్ని పొందిన ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ను తొలుత బలహీనం చేసిన తర్వాత ఇప్పుడు అధికారంలో ఉన్న జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి అధికారాన్ని వేరు చేయాలన్న నిర్ణయానికి

(మిగతా 2వ పేజీలో)



## ఈ నెల 29న దీక్షా దివాస్ ఘనంగా నిర్వహించాలి

### ::: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా దీక్షా దివాస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్. భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 29న దీక్షా దివాస్, ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దశాబ్దన్నర క్రితం పార్టీ అధినేత కెసిఆర్ తెలంగాణ వచ్చుడో..కెసిఆర్ సచ్చుడో" అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివాస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు.

దీక్షా దివాస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లా పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ 29న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో నిర్వహించాలి. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

# మహా పాదయాత్ర భక్తిభవానికి నిదర్శనం

**- శివ స్వాముల 12వ మహా పాదయాత్రకు భక్తుల విశేష స్పందన**

**- జగద్గిరిగుట్ట నుంచి శ్రీశైలం దాకా భక్తి నడకయాత్ర**

**- భక్తి, సేవ, సనాతన ధర్మప్రచారానికి మార్గదర్శిగా పాదయాత్ర**



జగద్గిరిగుట్ట నవంబర్ 22( వాయిస్ టుడే): ప్రతి సంవత్సరం కార్తీక మాసం సమీపించగానే జగద్గిరిగుట్ట ప్రాంతం భక్తి సంద్రమై మారుతుంది. ఆ భక్తి ప్రవాహంలో 12వ మహా పాదయాత్రకు శనివారం ఉదయం ఘనంగా శ్రీకారం చుడుతున్నారు శివస్వాములు. కొలుకుల సత్యనారాయణ (బండి) శివ గురు స్వామి ఆధ్వర్యంలో, మగ్దుమ్‌నగర్ శివ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నుండి శ్రీశైలం మల్లికార్జున స్వామివారి ఆలయానికి ఈ భక్తి ప్రయాణం ఆరంభం కానుంది. గత 11 ఏళ్లుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ పాదయాత్రకు జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ శివ స్వామి ముందుండి ప్రతి సంవత్సరం సుమారు 70 మంది శిష్యగణంతో పాల్గొంటున్నారు. కార్తీకమాసం మొదటి రోజు మాలధారణతో ప్రారంభమయ్యే ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో శివస్వాములు అయ్యప్ప స్వాములకు, శివునికి భక్తి సేవలు నిర్వహిస్తూ ప్రజల్లో ధార్మిక విలువలను పెంపొందిస్తున్నారు.

### ఆరంభ రోజు నుంచే ఆధ్యాత్మిక వాతావరణం

మొదటి రోజు ఉదయం 4:30 గంటలకు జగద్గిరిగుట్ట దేవస్థానంలో శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శివస్వాముల చేత కొబ్బరికాయలు కొట్టించి "ఓం నమః శివాయ" జపధ్వనులతో పాదయాత్ర ప్రారంభం అవుతుంది.ప్రథమ దర్శనంగా బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ఆశీస్సులు పొంది మధ్యాహ్నం అప్జల్గంజ్ ఆశ్రమంలో బిక్ష కార్యక్రమం ముగించుకుని రాత్రి పహాడీ షరీఫ్ ఆశ్రమం వద్ద బస చేస్తారు.

### - శివస్వాముల ఉత్సాహం
### - పాదయాత్ర విజయానికి బలం

"ఈ పాదయాత్రను మహోత్సవంగా నిలిపేది శివస్వాముల అంకితభావమే" అని 126వ డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ శివ గురు స్వామి తెలిపారు. ప్రతి ఏడాది పాల్గొనేవారి సంఖ్య పెరుగుతూ, ఈ యాత్ర ఒక ఆధ్యాత్మిక జాతరగా మారిందని పేర్కొన్నారు. ప్రాంతం నలుమూలల నుంచి శివస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్ర వైభవాన్ని మరింత పెంచుతున్నారని ఆయన అన్నారు.

### పది రోజుల పాదయాత్ర – ఆధ్యాత్మిక మార్గసంచరణ

1వ రోజు: జగద్గిరిగుట్ట నుండి పహాడీ షరీఫ్ ఆశ్రమం

2 వ రోజు: పహాడీ షరీఫ్ నుండి కందుకూరు ఫంక్షన్ హాల్

3వ రోజు: కందుకూరు నుండి ఆమనగల్ ఫంక్షన్ హాల్

4 వ రోజు:ఆమనగల్ నుండి కల్వకుర్తి హనుమాన్ దేవస

5వ రోజు : కల్వకుర్తి నుండి హాజీపూర్ హనుమాన్ దేవస్థానం

6వ రోజు: హాజీపూర్ నుండి మన్ననూరు చెక్‌పోస్ట్

7 వ రోజు: మన్ననూరు నుండి వత్వర్లపైయ్ ప్రభుత్వ గురుకుల పాఠశాల

8వ రోజు: వత్వర్లపైయ్ నుండి దోమలపెంట రామాలయం

9వ రోజు: దోమలపెంట నుండి అటకేశ్వరం ఆశ్రమం – పాలధార – పంచదార

10వ రోజు: అటకేశ్వరం ఆశ్రమంలో ఇరుముడి సమర్పణతో పాదయాత్ర సమాప్తి

### ఇరుముడి సమర్పణతో యాత్ర ముగింపు – ఆధ్యాత్మిక శిఖరం

చివరి రోజు అటకేశ్వరం ఆశ్రమంలో స్వాములందరూ ఇరుముడి సమర్పణ చేసి పాదయాత్రను ముగించుకుంటారు. ఈ పది రోజుల ప్రయాణం శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా శివభక్తులను మరింత పటిష్టం చేస్తుంది. భక్తి, సేవ భావనలతో శ్రీశైలం వైపు సాగుతున్న ఈ నడకయాత్ర ప్రాంతీయులలో ఆధ్యాత్మిక స్ఫూర్తిగా నిలుస్తోంది.




## చదువుతోనే సమాజంలో మార్పు

**జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఐఏఎస్**

**ఘనంగా రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల స్నాతకోత్సవం**

హైదరాబాద్, నవంబర్ 22: చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఆ దిశగా విద్యార్థులు ముందుకు వెళ్ళాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఐఏఎస్ సూచించారు. నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో శనివారం నిర్వహించిన 14వ స్నాతకోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని 2023 -24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఉన్న రాజా బహదూర్ వెంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల అడిటోరియంలో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర అధ్యయనం ముఖ్యమని చెప్పారు. భవిష్యత్ అంతా యువతరానిదే అని అన్నారు. కళాశాల చదువు ముగిసిన వెంటనే ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య వంటి ఎన్నో మార్గాలు ఉన్నాయని, వాటిలో ఏదైనా ఒక్క దానిని ఎంచుకుని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. డిజిటల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రజంటేషన్ను మెరుగుపరుచుకోవాలని, ఇవి ఉద్యోగ విపణిలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం జీవితాంతం విద్యార్థులకు బలమని, సమాజం కోసం సేవాభావంతో పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్య జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర సింగ్, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జె. అచ్యుతదేవి, హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ కట్టా ముత్యంరెడ్డి, కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ జి. సుదర్శన్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి. వాణి మాధవి, వైస్ ప్రిన్సిపల్ కె. సింధూరి, కన్వీనర్ డాక్టర్ ఎం.సుచిత్ర, కో కన్వీనర్ డాక్టర్ కె. స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## బికె అర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ నవంబర్ 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ సమీపంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు.బి.కె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ వైద్య బృందంచే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు.నేటి సమాజానికి మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు.వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని,తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తం చేశారు.అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు.అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ బండ నరసింహ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎ.అర్.సాదు యాదవ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ వేణు, దుద్దు నర్సింగ్ రావు,రంగయ్య, రచ్చ నాయక్, శ్రీనివాస్ చారి కృష్ణవేణి బృందం నరసింహారెడ్డి,శ్రీశైలం యాదవ్,పృద్వి, కాలనీ వాసులు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు కాలనీల.. మా సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వినతి

### - జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నాలుగు కాలనీల మధ్య ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయడం ప్రభుత్వ అధికారులకు తగదని ఆయా కాలనీల జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య అన్నారు. ఇల్ల మధ్యలో ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయడంతో తమ కాలనీలకు దుర్వాసనతో,విపరీతమైన దోమలు వచ్చి, రోగాల బారిన పడతామని జర మా సమస్యను పట్టించుకుని పరిష్కారాన్ని కృషి చేయాలని నాలుగు కాలనీల జేఏసీ సభ్యులు శనివారం రోజు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకుడు బెతి సుభాష్ రెడ్డికి జేఏసి నాయకులు వినతి పత్రం అందజేశారు. మా ప్రాంతంలో ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయడంతో,తమ కాలనీలో నివసించే ప్రజలకు, చిన్న పిల్లలకు అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, సంబంధిత అధికారులు ఈ ప్రాంతం నుండి ఎస్టిపి ప్లాంటు యొక్క అలైన్మెంట్ను మార్చాలని నాలుగు కాలనీల జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య శనివారం ఉప్పల్ జిహెచ్ఎంసి డీసీకి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా ఉప్పల్ హిల్స్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమాధానం సొసైటీ, కుర్మానగర్ కాలనీల పక్కన నిర్మాణం చేపడుతున్న (ఎస్ టి పి) పాయింట్ ను వెంటనే తొలగించి వేరే ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలని సంబంధిత మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి వివరించారు. అదేవిధంగా ఈ ప్రాంతం మంతా నివాస యోగితా ప్రాంతమని,ఇక్కడ 4వేల కుటుంబాలు నివసిస్తున్నారని, ఎస్ టి పి పాయింటును ఇక్కడ నిర్మాణం చేపడితే అనేక దుర్వాసన వచ్చి రోగాల బారిన పడతారని, ఈ ఎస్ టి పి పాయింట్ పీర్జాదిగూడ కు సంబంధించింది కాబట్టి పీర్జాదిగూడ ప్రాంతంలో మూసి పక్కన ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందుకు మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎస్ టి పి ప్లాంటు అలైన్మెంట్ చేంజ్ చేయాలని,ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు, స్థానిక మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని,అవసరమైతే మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత ఆర్డీవో,ఎమ్మార్వో తో మాట్లాడి సర్వే చేయించి వేరే ప్రాంతంలోకి ఈ ఎస్ టి పి పాయింట్ ను మార్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తామని బేతి సుభాష్ రెడ్డి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు కాలనీల చెందిన సభ్యులు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ వినతి పత్రము అందజేసినట్లు, జేఏసీ గౌరవ అధ్యక్షులు నోముల మైసయ్య, అధ్యక్షుడు బాజా అబ్బయ్య, సలహాదారులు సజ్జనపు సోమయ్య,ట్రెజరర్ బెల్లంకొండ నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శీలం నరసింహ, అక్కడ రవి, కే రాజా చారి, నరేందర్ నాయక్, నా కీర్తి శీను, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## సితారే గోల్డ్ & డైమండ్స్ ప్రారంభోత్సవం

కుత్బుల్లాపూర్ నవంబర్ 22( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర హైవే వద్ద ఆర్. రదీష్ కుమార్ మొహమ్మద్ అలీ మరియు శిహాబ్ నూతనంగా ఏర్పాటు చేసిన సితారే గోల్డ్ %డ% డైమండ్స్ రెండో బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీతారే గోల్డ్ అండ్ డైమండ్స్ ను ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో 132 జీడిమెట్ల డివిజన్ బీజేపీ అధ్యక్షులు జోగిని రాజు, అజిష్ నాయర్, నల్లనాగుల కృష్ణ, పాపయ్యదొర, శ్రీకాంత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రజితపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ డివిజన్లో సాయిబాబా కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గి,గృహాలకు నిరంతరంగా, స్థిరంగా విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ కొత్త ట్రాన్స్ఫారం కోసం విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఇ ప్రతిభ సోనీ, డి ఈ సుబ్బారావు, ఏడి రవీందర్, ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, కాలనీవాసులు అంజిరెడ్డి, సురేష్, తెలకల మోహన్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి,గణేష్,రత్నం, రామచంద్రయ్య,రమణారెడ్డి, మల్లేష్, వెంకటరెడ్డి, నరసింహ, సత్తిరెడ్డి, వెంకటేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, అన్వర్, బుడిగె మల్లేష్, శ్రీను, నాగూర్ భాష,పిరాంబి, వీరప్ప, వీరేష్, ఇతరులు పాల్గొన్నారు.




## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన పటాన్చెరు విద్యార్థులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. పటాన్చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన వీరారెడ్డి కుమారుడు పట్లోళ్ల ఆర్యన్ రెడ్డి, తీర్థ అనే విద్యార్థులు ఇటీవల వికారాబాద్ లో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ సెలక్షన్స్ లో పాల్గొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సాహిల్ క్రికెట్ అకాడమీని సందర్శించిన మాదిరి పృథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పటాన్చెరువు పట్టణంలోని గౌతమ్ నగర్ సీతారామయ్య వెంచర్‌లో ఇటీవల ప్రారంభమైన సాహిల్ క్రికెట్ అకాడమీని MDR ఫౌండేషన్ కో-ఫౌండర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి పృథ్వీరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వహణ, కోచ్‌లు, యువ క్రికెటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని వారికి అవసరమైన సదుపాయాలపై అవగాహన పొందారు.

భవిష్యత్తులో స్థానిక యువ ప్రతిభను రాష్ట్రం, దేశ స్థాయికి తీసుకెళ్లేందుకు అకాడమీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, ధైర్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని ఆశ్వాసం ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్) : సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులులుల పి.పాండురంగారెడ్డి,బి.నాగేశ్వరరావు, ఎం.డి. వాజీద్ అలీ లు అన్నారు.నేడు సి ఐ టి యు ఆధ్వర్యంలో పటాన్చెరు శాంతినగర్ శ్రామిక్ భవన్ నుండి ఆర్ టి సి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. జి వో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిన్న 4 లేబర్ కోడ్ లను అమలుకు జి వో లు తెచ్చిందని అన్నారు.వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు.1887 సంవత్సరంలో అమెరికా చికాగో నగరంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని కేంద్ర ప్రభుత్వం 12 గంటలకు ఆమోదం తెలిపి అమలు చేస్తుందని అన్నారు.పరిశ్రమల్లో మహిళా కార్మికుల చేత నైట్ షిఫ్ట్ చేయించేందుకు రాత్రి 9నుండి ఉదయం 7 గంటల వరకు జి వో లు తెచ్చారని అన్నారు.1970లో వచ్చిన కాంట్రాక్ట్ కార్మికుల చట్టాన్ని తుంగలో తొక్కారని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులు జీతల కోసం ఎవర్ని అడగాలని అన్నారు.కార్మిక శాఖలను ఎత్తేస్తారని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం



2019,2020 లో చట్ట సభల్లో ఏకపక్షంగా తన బలంతో ఆమోదించుకుందని అన్నారు.అప్పటి నుండి కార్మిక వర్గం 9దేశ వ్యాప్త సమ్మెలు చేయడంతో అమలుకు సాహసం చేయలేదని అన్నారు. ప్రస్తుతం 3వ సారి అధికారంలోకి వచ్చి 4లేబర్ కోడ్ లను అమలుకు జి వో తెచ్చిందని అన్నారు.4 చట్టాలు కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తుందని అన్నారు. అందుకోసం కార్మిక వర్గం మరింత ప్రతి ఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా నాయకులు ఎం డి వాజీదాలి,కోనయ్య , వెంకట్రామి రెడ్డి, విష్ణు, నర్సింగ్ రావు,మూర్తి, నారాయణ పాల్గొన్నారు.



## నార్సింగి నుండి గుజరాత్ తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్) : పఠాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్తంగి ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ –3 వద్ద సివిల్ సప్లై ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల తనిఖీలు. బియ్యం తరలిస్తున్న లారీ తో పాటు ఇమ్రాన్ అనే డ్రైవర్ ను అదుపులో తీసుకున్న పోలీసులు. బీదర్ కు చెందిన వ్యాపారస్తుడు నార్సింగి లో రేషన్ బియ్యం ను కొనుగోలు చేసి గుజరాత్ కు సప్లై చేస్తున్నాడని సమాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు.



## అన్నదానం మహాదానం.. పేదల ఆకలి తీరుస్తున్న హెూప్ ఫౌండేషన్

శేరిలింగంపల్లి, నవంబర్ 22 (వాయిస్ టుడే): అన్ని దానాలలోకెళ్ల అన్నదానం మహాదానమని హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 159 వ అన్నదాన కార్యక్రమం గంగారం లో ని హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2900 మందికి హెూప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమం 159 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని తెలిపారు. వేల మంది ఒక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ సంధర్బంగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కాలనీ సమీపంలోని మద్యం దుకాణాన్ని తొలగించాలి

### బేగంపేట్ గురుమూర్తి కాలనీవాసుల డిమాండ్

సికింద్రాబాద్ నవంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): జనావాస ప్రాంతాలలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ బేగంపేట హార్మోని అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు శాంతియుత ర్యాలీ చేపట్టారు. మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని కోరుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. బేగంపేట గురుమూర్తి కాలనీ సమీపంలో గత నాలుగు సంవత్సరాలుగా మద్యం దుకాణం నడుస్తుండడం మూలంగా కాలనీవాసులు, విద్యార్థులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల మద్యం టెండర్లు పూర్తవగా వచ్చే నెల 1 నుండి నూతన దుకాణాలు ప్రారంభం కానున్న తరుణంలో కాలనీ సమీపంలో ఉన్న మద్యం దుకాణాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో మద్యం సేవించిన మత్తులో మందుబాబులు కాలనీకి చెందిన విద్యార్థినిలు,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తెలిపారు. కాలనీ లోపలికి రావాలంటే భయాందోళనకు గురికావాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోకి రావాల్సిన ఏకైక రహదారి మార్గం పక్కనే మద్యం దుకాణం ఉండడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్తే నిర్లక్ష్యాలకు సమాధానాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని మద్యం దుకాణాన్ని వేరొక చోటికి తరలించేంతవరకు పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీసీపీల బదిలీ



హైదరాబాద్: హైదరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ కవితను.. వరంగల్ సెంట్రల్‌జోన్ డీసీపీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె స్థానంలో రాచకొండ క్రైమ్స్ డీసీపీ వి.అరవింద్ బాబుకు బాధ్యతలు అప్పగించింది. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర.. సైబరాబాద్ స్పెషల్‌బ్రాంచికి మార్చారు. ఆ స్థానంలో ఉన్న బి.సాయిశ్రీ సైబర్‌సెక్యూరిటీ బ్యూరోకి బదిలీ అయ్యారు. హైడ్రా అదనపు కమిషనర్ అశోక్‌కుమార్ సీఐడీ ఎస్పీగా.. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీబీ జేడీ శివరామ్, ట్రాన్స్‌కో ఎస్పీ జగదీశ్వర్‌రెడ్డి ఇంటెలిజెన్స్‌కు.. ఇంటెలిజెన్స్ ఎస్పీ రవీందర్‌రెడ్డి గ్రేహౌండ్స్‌కు బదిలీ అయ్యారు.



## వైష్ణవిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కూకట్ పల్లి, నవంబర్ 22(వాయిస్ టుడే): జగద్గిరిగుట్టలోని వైష్ణవి టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్, మల్లారెడ్డి ఆసుపత్రి లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు, జోనల్ సభ్యులు లయన్ పాషాలు ముఖ్యఅతిథిలు గా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. జనరల్, గుండె, కంటి, దంత, మహిళ తదితర విభాగాలలో వైద్య పరీక్షలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా లైయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు లయన్ బిర్రు ఆంజనేయులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో లైయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వైష్ణవి పాఠశాల యాజమాన్యం ముందుకు వచ్చి వైద్య శిబిరాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలతో పాటు, పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఆస్పత్రుల వద్ద నిరంతరాయంగా టిఫిన్ ఏర్పాటు లాంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి పాఠశాల చైర్మన్ సిహెచ్ నరసింహులు గౌడ్, డైరెక్టర్ జి. బాలరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా సమగ్ర అభివృద్ధికై విద్యార్థి సభ

### ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ కార్యదర్శి శివశంకర్



హైద్రాబాద్ (వాయిస్ టుడే): వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎందరికో మార్గదర్శకంగా నిలిచింది. జ్ఞానసరస్వతి నిలయమైన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యారంగానికి తలమానికంగా నిలుస్తోంది. ఉస్మానియాలో చదవడం అనేది అనేకమంది విద్యార్థులకు ఒక భాగ్యం, ఒక గౌరవంగా భావించబడుతోంది. నూతనంగా అడుగుపెడుతున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, ఉస్మానియా విశ్వవిద్యాలయ గొప్పతనాన్ని, పూర్వ వైభవాన్ని తెలియజేసి, దానిని తిరిగి తేవడంలో మనమందరం భాగస్వాములు కావాలని కోరుతున్నాము. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నవంబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించబోయే నూతన విద్యార్థుల స్వాగత సభకు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తోంది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా డిసెంబర్లో విడుదల చేస్తానన్న 1000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్టాన్‌ఫోర్డ్%–%ఆక్స్ఫర్డ్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు రేపు జరగబోయే ఉస్మానియా విద్యార్థి సమగ్ర అభివృద్ధి సభలో పాల్గొని మనయొక్క అభిప్రాయాలు తెలియజేసి ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధి కై సమర శంఖం పూరిద్దాం.

## 5వ డివిజన్లో నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం

### పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



బోడుప్పల్, (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 22 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ భీమ్ రెడ్డి నగర్ కాలనీ శివాలయం రోడ్డులో నూతన సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పనులను పర్యవేక్షించారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించామని అన్నారు, నాణ్యతలో రాజీ పడకుండా త్వరగా పనులు పూర్తిచేయాలని సదరు కాంట్రాక్టర్ కు సింగిరెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ,డివిజన్ నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటు

### ఎస్ జె టెన్నిస్ మెన్స్ డబుల్ విజేతలు శ్యాంసుందర్ అనిల్ రెడ్డి

మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 22 : పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోగల ఎస్ జె టెన్నిస్ అకాడమీ లో నిర్వాహకుల కొప్పుల సందీప్ రెడ్డి జగన్నాథం ఆధ్వర్యంలో శనివారం రోజున డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో16 మంది క్రీడాకారులు పాల్గొనగా మొదటి విజేతలుగా ఆడెపు శ్యాంసుందర్,నాగిరెడ్డి అనిల్ రెడ్డి రెండో విజేతలుగా రామ్ మనోజ్ చిర్ర శ్రీధర్ రెడ్డిలు నిలిచారు. ఈ సందర్భంగా టెన్నిస్ అకాడమీ నిర్వాహకుడు సందీప్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసం తోపాటు ఆరోగ్యవంతులుగా ఉండడానికి దోహదపడతాయి అని అన్నాడు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ క్రీడాకారులు ఎంవి అప్పలచార్యులు, రాజారత్నం, చంద్రకాంత్ రెడ్డి, వెంకన్న, హనుమంతరావు, మహేష్ రెడ్డి, అభిషేక్, సాయి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో అదుర్తి సూర్యకుమారికి పీహెచ్డీ

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని అదుర్తి సూర్యకుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చితలూరి సుధాకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

'పైనారో పైరజోల్స్, ట్రయాజోల్ పొందుపరచిన బెంజోక్సాజోల్ ఆక్సాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, లక్షణం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. తేలికపాటి పరిస్థితులలో పునర్వినియోగించ దగిన పాలీస్టైరిన్ పారా టోలుయెన్ సల్ఫోనిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి పైరానో, స్పిరో పైరజోల్ ల కోసం సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఆమె దృష్టి పెట్టినట్టు వివరించారు. ఈ వినూత్న పర్యావరణ అనుకూల రసాయన (గ్రీన్ కెమిస్ట్రీ) విధానం సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్యలు, అధిక దిగుబడి, పర్యావరణ స్థిరత్వాన్ని అందిస్తుందన్నారు.



డాక్టర్ సూర్యకుమారి పరిశోధన యొక్క తరువాతి దశలో, ఆమె క్లిక్ కెమిస్ట్రీని ఉపయోగించి నూతన ట్రయాజోల్ ఆధారిత బెంజోక్సాజోల్, ఆక్సాజోల్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి సంశ్లేషణ చేసి, వాటి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని అంచనా వేసినట్టు వివరించారు. అనేక సమ్మేళనాలు మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేకంగా గణనీయమైన కార్యాచరణను ప్రదర్శించాయన్నారు. ఇది కొత్త క్యాన్సర్ నిరోధక ఏజెంట్ల అభివృద్ధికి ఆశాజనకమైన పరిధిని సూచిస్తోందని తెలిపారు. ఆమె పరిశోధనలు గ్రీన్ కెమిస్ట్రీ, ఔషధ కెమిస్ట్రీ.. రెండింటికీ గణనీయంగా దోహదపడతాయని అభిలషిస్తున్నారు.

డాక్టర్ సూర్యకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# మేడిపల్లి సేజ్ పాఠశాలలో ఘనంగా కార్నివాల్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా శ్రీనిధి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఛాన్సలర్ డా" పి. నరసింహ రెడ్డి.**

**ప్రత్యేక ఆహ్వానితులుగా డి.ఆర్.డి.ఎల్ స్కూల్ ఎక్స్ ప్రిన్సిపల్ ఇ.ఎస్ నాయుడు.**



మేడిపల్లి, (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 22 : మేడిపల్లి మండలం లోని సేజ్ పాఠశాల ప్రాంగణంలో కార్నివాల్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. నా మట్టి – నాదేశం అనే నినదామును పునాదిగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శ్రీనిధి యూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ డా "పి. నరసింహారెడ్డి. విచ్చేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఇ.ఎస్. నాయుడు హాజరయ్యారు.వీరు తమ ప్రసంగాలతో విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ అభినందించారు. సేజ్ పాఠశాల విద్యార్థులందరూ సమిష్టిగా శ్రమించి సమగ్ర భారతవానిని ఈ కార్నివల్ లో ఆవిష్కృతం చేశారు. భాషలు, సంస్కృతులు, వాయిద్య, రవాణా, కృత్రిమ ప్రాచీనం నుండి నేటి ఆధునికత వరకే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి సాంకేతికత రాబోతుందో తమ నమూనాల ద్వారా విద్యార్థులు ఈ కార్నివాల్ లో ప్రదర్శించారు. ఈ నమూనాలు విద్యార్థుల తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి మరియు ప్రశంసలు పొందాయి. ఈ కార్యక్రమంలో సెజ్ పాఠశాల ప్రిన్సిపల్ చైత్ర రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి, డైరెక్టర్ రోహిత్ రెడ్డి పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినందుకు విద్యార్థినీ, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, నా మట్టి – నా దేశం అనే నినాదాన్ని బలపరుస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఆహుతుల అందరిని సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించి ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సేజ్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్నివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం: జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

### పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నరు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమన్ని.దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈశిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన,దృష్టి సమస్యల నిర్ధారణ,అవసరమైన మందులు,సూచనలు అందించారు.రోజువారీ ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి,శ్రీనివాస్ ,రవి,నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గోవిందా రాజు స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్‌బీ ఆది శ్రీనివాస్

**స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందారాజుల స్వామి వారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి.. మహిళలకు ఆత్మ గౌరవం: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట లో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో బీమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిబీ కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18– 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15–18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని అన్నారు.

## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

**మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 23: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి లో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

బోయినపల్లి రైతు వేదికలో బీమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిబీకింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.



## చట్టాలపై అవగాహన తప్పనిసరి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**

మల్లాపూర్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి నవంబర్ 22: ఈనాటి యువత,తల్లిదండ్రులకే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రత్న పద్మావతి అన్నారు. శనివారం మెటుపల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనాటి కుమారులు,కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యతరాహిత్యం అన్నారు. ఈనాటి స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు,ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకుముందు పాఠశాలలో కీ.శే. రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం నిర్మించిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. చదువుల తల్లి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం మరచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు,జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్,కాసుల్ల పావని,డియస్పి రాములు,జిల్లా విద్యా అధికారి రాము,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్,రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి,కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్,సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు,కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ మచ్చుకంటి భూమేశ్వర్,తహసీల్దార్ రమేష్ గౌడ్,యంఈవో దామోదర్ రెడ్డి, విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి అవతరణ దినోత్సవం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని వివేక వర్ధిని ఉన్నత పాఠశాలలో ఎన్ సిసి అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి అత్యవసర పరిస్థితుల్లో సేవల నిమిత్తం సిద్ధంగా ఉంచడం ఎన్ సీసీ ప్రధాన లక్ష్యం అని స్కూలు రోజుల నుంచి తల పై ఎర్రటి కుచ్చులుగల టోపి తో ఖాకీ దుస్తులు ధరించి శిక్షణ తీసుకునే విద్యార్థులనే ఎన్.సి.సి. స్టూడెంట్స్ అంటాము . నేటి చిన్నారులే రేపటి పౌరులు ... క్రమశిక్షణాయుత , దేశభక్తిగ పౌరులను తయారుచేయడమే ఎన్.సి.సి. ముఖ్య ఉద్దేశము . ఎన్.సి.సి. లో చేరే పిల్లలు దృఢ చిత్తము తో శిక్షణ సాగిస్తుంటారు . ఎన్ సి సి సర్టిఫికెట్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగ అవకాశాలకు తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకవర్ధిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: సిరిసిల్ల నియోజకవర్గ మహిళలకు జిల్లా కేంద్రంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ..సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బీమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీబీకార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారు.

అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుంది. అని అన్నారు.



## లేబర్ కోడుల అమలుపై సింగరేణి గనుల్లో సిఐటియు నిరసనలు

రామకృష్ణాపూర్, నవంబర్ 22( వాయిస్ టుడే): బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న కొత్త లేబర్ కోడులుకు వ్యతిరేకంగా సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని పలు బొగ్గు గనుల్లో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.నూతన కార్మిక చట్టాలు అమలులోకి వస్తే కార్మికుల హక్కులు గణనీయంగా తగ్గిపోతాయని, కార్మిక సంఘాల శక్తిని బలహీనపరిచేలా నిబంధనలు రూపొందించారని నాయకులు ఆరోపించారు. బీహార్‌లో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఈ కోడుల అమలుపై కేంద్రం పూనుకున్నదని వ్యాఖ్యానించారు.కొత్త లేబర్ కోడుల్లో భాగంగ మహిళలతో 24 గంటలపాటు విధులు చేయించుకునే అవకాశం ఉందని, సంస్థలు కార్మికుల పీఎఫ్‌ను 10 శాతం వరకు తగ్గించుకోవచ్చని పూర్తిగా చెల్లించకపోయే అవకాశం లేకపోలేదని అన్నారు. పరిశ్రమలలో 51 శాతం ఓట్లు వచ్చినప్పుడే యూనియన్ గుర్తింపు సంఘంగా ఉండాలని, 20 శాతం కన్నా తక్కువ ఓట్లు వచ్చిన సంఘాలను పట్టించుకునే అవసరం లేకపోవడం, పరిశీలనాధికారుల పర్యవేక్షణను తగ్గించడం, సూపర్వైజర్లకు కార్మిక చట్టాలు వర్తించకపోవడం, వేజ్ బోర్డులను రద్దు చేయడం, సమ్మె హక్కును పరిమితం చేయడం వంటి కార్మిక వ్యతిరేక నిబంధనలు ఉన్నాయని నేతలు పేర్కొన్నారు. దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, కేంద్ర అనుబంధ సంఘం మాత్రం వీటిని స్వాగతించడం సరైంది కాదని విమర్శించారు. భవిష్యత్తులో కార్మిక వ్యతిరేక విధానాలకు ఎదురు నిలవడానికి అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఆదర్శ్, దెబ్బటి తిరుపతి, నాగవెల్లి శ్రీధర్, కుక్కల శ్రీను, సురేష్, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన్, డ్రగ్స్ పై, ఫోక్సో చట్టంపై అవగాహన

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల .డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం , సఖి కో ఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ.. ఫోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అమ్మాయిలను లైంగికంగా గాని మానసికంగా గాని వేధిస్తే వారిపై ఫోక్సో కేసు అమలు చేస్తారని విద్యార్థులు వాటికి దూరంగా ఉండి మీరు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు తెలిపారు. ఒకసారి పొక్సో కేసు వచ్చిందంటే మీ జీవితం పాడవుతుందని వారు తెలిపారు. నిషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన్ లో భాగంగా డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్ధన్ మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి మీరు మంచి విద్య ను అభ్యసించాలని డ్రగ్స్ కు బానిస కాకుండా మొదట్లోనే దానికి దూరంగా ఉండి జీవితాన్ని మంచి మార్గంలో ఉంచుకోవాలని తెలిపారు . ఒకవేళ ఎవరైనా డ్రగ్స్ అమ్మిన కొన్న వారి వివరాలను తెలియజేస్తే వారిపై కేసు నమోదు అవుతుందని మీ పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇదే కార్యక్రమంలో దేవిక జెండర్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే మంచి మార్గంలో వెళ్లి మంచి జీవితాన్ని ఎన్నుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే విజయ రఘునందన్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సామల వివేకానంద అధ్యాపకులు కేదారేశ్వర ,ఆంజనేయులు , చంద్రమౌళి,రాజయ్య ,కనకయ్య ,వెంకటేశం , సురేష్,రాజశేఖర్ చంద్రశేఖర్, శ్రీనివాస్,అరుంధతి , సరోజన,విజయ, సుజిత,మమత మొదలగువారు పాల్గొన్నారు.



## రైస్ మిల్ కాలుష్యంపై ఫిర్యాదు

రాయికల్( వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని మార్కెట్ వాడలో ఉన్న రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవాలని కోరుతు స్థానిక కాలనీ వాసులు పురపాలక సంఘం కమిషనర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైస్ మిల్లులో వడ్లు బియ్యంగా మార్చడంలో వచ్చే సన్నపు ధూళి వలన పెద్దలు, చిన్నారులు తరచూ అనారోగ్యాలకు గురవుతున్నామని, ఆస్పత్రులకు వెళ్ళినప్పుడల్లా వేలకు వేలు ఖర్చుల పాలవుతున్నామని చెప్పారు. కాలనీ వాసులు మరణానికి చేరువ కాకముందే రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని, ఇళ్లకు దూరంగా రైస్ మిల్లును తరలించాలని వినతిపత్రంలో కోరామన్నారు. ఈ కార్యక్రమంలో అంతడ్పుల రాజయ్య, సుంకే గంగారాజం, అగ్గిమల్ల హన్మాండ్లు, సుంకె రాజేందర్, నిగ స్వామి, దొనకంటి రాజేందర్, అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

వాయిస్ టుడే ఝరాసంగం సంగారెడ్డి జిల్లా నంబర్ 22: జహీరాబాద్ మండలంలోని మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో కామిరెడ్డి సాయి రెడ్డి, సరోజా, రఘుల్ రెడ్డి గారి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో గృహ సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన గురించి సమాచారం తెలుసుకున్న జహీరాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, పలువురు పార్టీ నాయకులు కూడా ఉన్నారు. బాధితులు ఎదుర్కొన్న నష్టాన్ని అంచనా వేసి, వారికి అందాల్సిన నష్టపరిహారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం తరపున పూర్తి సహాయాన్ని అందిస్తామని బాధితులకు ధైర్యం చెప్పారు.

## ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

**హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్, గజసింగవరం, గోరంటాల, గంభీరావుపేట, లింగన్నపేట, ముస్తఫానగర్, ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్, పదిర, రాగట్లపల్లి, నారాయణపూర్, ఎల్లారెడ్డిపేట, బొప్పాపూర్, తిమ్మాపూర్, కిషన్ దాస్ పేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం తదితర అంశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్లు మారుతి రెడ్డి, సుజాత తదితరులు ఉన్నారు.




## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి జన్మదిన వేడుకలు

**సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్‌బీ ఘనంగా వేడుకలు నిర్వహించారు**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జన్మదిన వేడుకలు, జిల్లా నలుమూల నుంచి వచ్చిన అన్ని మండలాల నాయకుల తో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, నర్సయ్య, శ్రీనివాస్, శేఖర్, అభినవ్, విజయ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, స్థానిక కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మికంగా తనిఖీబీ



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత తెలంగాణ డయాగ్నెట్ స్టిక్ సెంటర్ ను, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే రక్త నమోనా పరీక్షలను, రిజిస్టర్ను పరిశీలించి సరియైన రిపోర్టులు అందించి ప్రజల వ్యాధులను అరికట్టులలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి, చిన్నపిల్లల తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ, అలాగే వైద్య సిబ్బందికి సూచించారు.



## ఘనంగా సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజులారెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజల్లో అనునిత్యం అన్ని తానై పరితపించే మంజుల అక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువసేన సభ్యులు**

**నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు**
**నిత్యం ప్రజల్లో ఉండాలని ఆశీర్వాదాలు**

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ సామజిక సేవకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి జన్మదిన వేడుకలు హుస్నాబాద్ మంజులారెడ్డి కార్యాలయంలో,స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన వేడుకలు మంజుల రెడ్డి అభిమానులు,గిరిజన,దళిత సంఘాల నాయకులు, కేఎంఆర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. టపాసులుకాలుస్తూ కేక్ కట్ చేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి నేనున్నా అంటూ అండగా నిలుస్తూ ప్రజాసేవే పరమావధిగా అనునిత్యం జనాల్లో ఉండే నమ్మినవారికి అండగా నిలిచేమీ నైజం, అని ఇచ్చిన మాటకు కట్టుబడే మీ వ్యక్తిత్వం అని, ప్రజాసేవ కోసం మీరు పడే తపన నిత్యం మాకు స్ఫూర్తిని మాకు నిత్యం స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటాయని పలువురు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ప్రతి ప్రజా సమస్యలపై పోరాడే తత్వం గల నాయకురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంజుల రెడ్డి యూత్ సభ్యులు గిరిజన సంఘాల నాయకులు ధరావతు తిరుపతి నాయక్ భూక్య రమేష్ నాయక్ రవీందర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## జాతీయ దత్తత , బాలల హక్కులు

### గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు

కృష్ణాజిల్లా –గన్నవరం : జాతీయ దత్తత , బాలల హక్కులు నవంబర్ (14 బి 30) మాస%శీ% పురస్కరించుకుని కేర్ అండ్ షేర్ చారిటబుల్ ట్రస్ట్ బుద్ధవరం కృష్ణ జిల్లా యందు చట్ట బద్ధమైన పిల్లల దత్తత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రూత్ హర్పర్ అంగన్వాడీ సిబ్బంది తో మాట్లాడారు. ఆడపిల్లల విభాగం ఇన్చార్జ్ పరిమి స్వర్ణ బాలల హక్కులు. గుడ్ టచ్. బ్యాడ్ టచ్ గురించి ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సు లో బుద్ధవరం పంచాయితీ ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు , కేర్ అండ్ షేర్ స్కూల్ ఉపాధ్యాయులు, డాడీ హెూమ్ సీనియర్ డైరెక్టర్ రోసాన్నో, పసల రత్నం. శ్రీకన్యా, సంగీత రావు గారు పాల్గొన్నారు. మరియు ఇటలీ దేశం నుండి వచ్చిన. మమ్మీ డాడీ ప్రెసిడెంట్ జార్జియా పొలాస్త్రి. రినాతొ, మద్ద లీన. అలీసియా కేర్ అండ్ షేర్ సిబ్బంది చేస్తున్న సేవల గురించి కొనియాడారు.




## నాలుగు లేబర్ కోడ్లు.. వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్–22 వాయిస్ టుడే: సిఐటియు సుల్తానాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కార్డులకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య హాజరై మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ సర్కార్ శుక్రవారం నాలుగు లేబర్ కోడ్ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిందని, కార్మిక హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తిపరమైన భద్రతా, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ ను నవంబర్ ఇరవై ఒకటి రెండు వేల ఇరవై ఐదు, నుండి అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. ఇది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసం చేసిన నష్టదాయక నిర్ణయమని పేర్కొన్నారు. తద్వారా కేంద్రం కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కిందని విమర్శించారు. పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే ఇరవై తొమ్మిదవ కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని తెలిపారు. ఆత్మనిర్భర్ పేరుతో మోడీ సర్కార్ బరితెగించి ఈ చర్యకు పూనుకున్నదని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రెండు వేల ఇరవై నుంచి రెండు వేల ఇరవై ఐదు, జూలై తొమ్మిది దేశవ్యాప్త సమ్మె వరకు ఐదేండ్లపాటు సమ్మెలు, పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. అయినా కోట్లాది మంది కార్మికుల నిరసనలను కేంద్రం పరిగణలోకి తీసుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఉన్నదని మరో సారి రుజువు చేసుకున్నదని గుర్తు చేశారు. లేబర్ కోడ్ల అమలుకు రూల్స్ నిర్ణయించడంతో యాజమాన్యాల దోపిడీకి అంతే లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, వేగోళం శంకర్ గౌడ్, చందు, అనిల్, సది, రాజు, రాము, లక్ష్మణ్, తిరుపతి, శీను, వెంకటస్వామి, అశోక్, కృష్ణ, వసంత్, మల్లేష్, నారాయణ, సతీష్, శంకర్, సంతోష్, రమేష్, శ్రీనివాస్, మహేష్, రాజయ్య, కుమార్ పాల్గొన్నారు..



## ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంట

### జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

వాయిస్ టుడే, ఝరాసంగం నవంబర్ 22: జహీరాబాద్ శాసన సభ్యుడు కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు నిరంతర మరియు స్థిరమైన ఆదాయం అందించే పంటగా నిలుస్తుందని అన్నారు. శనివారం రంజోల్ బాబానగర్ గ్రామంలోని రైతు సత్యం ముదిరాజ్ వ్యవసాయ పొలంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఒకసారి నాటిన ఆయిల్ పామ్ చెట్లు 30 నుండి 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తాయని, తొలి నాలుగు సంవత్సరాల్లో రైతులు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం, వ్యవసాయ శాఖ మార్గదర్శకాలు వంటి విషయాలను ఎమ్మెల్యే వివరించారు. ఆయిల్ పామ్ ద్వారా అధిక లాభాలు సాధించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయాన్ని అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం, సొసైటీ చైర్మన్ మచందర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధి కొండల్‌రావు, విస్తరణాధికారులు ప్రదీప్ కుమార్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు త్వరలో వాట్సాప్ నెంబరు

### కార్పోరేట్ వైద్యంలో జాప్యం లేకుండా చర్యలు

### డయల్ యువర్ సీఎండీ కార్యక్రమంలో

### ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 22బీ పలు సమస్యలపై సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సమస్యలపై, సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై కార్మికుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. సింగరేణిలోని దాదాపు అన్ని ఏరియాల నుంచి 40 మంది కార్మికులు ఛైర్మన్కు ఫోన్ చేసి వివిధ అంశాలపై మాట్లాడారు.

ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి వీలుగా త్వరలో ఒక వాట్సాప్ నెంబరును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కార్మికులకు ఎదురయ్యే ఇబ్బందులను తెలియజేయడానికి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన సమయంలో అనుమతుల జారీ వేగంగా జరిగేలా, వైద్య సేవల విషయంలో జాప్యం లేకుండా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

హైదరాబాద్లో కార్పోరేట్ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం ఏరియాలో క్యాథ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసి స్థానికంగా కార్పోరేట్ వైద్య సేవలను అందించనున్నట్లు, త్వరలోనే దీన్ని ప్రారంభించనున్నట్లు వివరించారు.

భూ గర్భ గనుల్లో ఉత్పత్తి పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలువురు ఉద్యోగులు ఇచ్చిన సూచనలు బాగున్నాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేశారు. ఈపీ–ఫిట్టర్లకు పదోన్నతుల అంశంపైన సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఉద్యోగుల క్వార్టర్లలో సౌకర్యాల పెంపుదలకు సివిల్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. మెడికల్ బోర్డును ఈ నెలలో నిర్వహిస్తామని ప్రకటించారు. గైర్హాజరీలు చేసే ఉద్యోగులకు తోటి ఉద్యోగులుగా కౌన్సిలింగ్ ఇవ్వాలని తనకు ఫోన్ చేసిన కార్మికులకు సీఎండీ సూచించారు. సీఎండీతో మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం ఉంటుందని తొలుత చెప్పినప్పటికీ కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో కార్యక్రమాన్ని 6 గంటల వరకు కొనసాగించడం జరిగింది. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన విద్యార్థులు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్–22 వాయిస్ టుడే: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పెద్దపల్లి మై భారత్, స్పోర్ట్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కళాశాల విద్యార్థులు కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి, శ్రీధర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్,ఎస్,ఎస్ సిహెచ్ ప్రభాకర్, స్పోర్ట్స్ ఇంచార్జి కే.సునిల్, మాధవిలత, దేవేందర్, నిర్మల, అరుణ, రాజేందర్, అర్జున్, రాజశేఖర్, విక్రమాదిత్య, శ్రీనివాస్, వంశీ, మమత యువకులు తదితరులుపాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం

### ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది.

### జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్,నవంబర్ 22(వాయిస్ టుడే):జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు. కరీంనగర్ లో జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని అన్నారు.మండల ఇంచార్జ్ నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత,కొత్త నాయకులను కలుపుకొని మండలాల మరియు గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని వారు అన్నారు.

## సామాజిక రుగ్మతలపై అవగాహన సదస్సు

### యువత డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ J.A.C సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తూనే సమాజాన్ని ముఖ్యంగా కుటుంబాన్ని యువత జీవితాలను నాశనం చేసే దిశలో డ్రగ్స్ మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతున్న క్రమంలో డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జీవితాలను కాపాడుకోవాలని డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను హుస్నాబాద్ నియోజకవర్గ ంలోని అనేక గ్రామాలను ఏడు మండలాలను లో నిర్వహించినది. ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలని పిలుపునిచ్చినాము. చదువుకోవాలని జ్ఞానాన్ని పెంచుకోవాలని బుద్ధుడు, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ %దీ్వా%మండల్ వంటి మహనీయులు చరిత్రను అధ్యయనం చేయాలని గ్రామాలలో యాత్ర నిర్వహించినాము అదేవిధంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో సదస్సును నిర్వహించినాము అదే క్రమంలో ఈరోజు అనగా 22. 11 .2025 శనివారం రోజున ఏడు మండలాల లో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించినాము భారత రాజ్యాంగం వర్ధిల్లాలని జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గము కోరుకుంటూ పరిడవిల్లే విధంగా ఉండాలని సదస్సులను నిర్వహించబోతున్నాము .దీనికి యువత ,మహిళలు, కార్మికులు, రైతాంగం మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కేజీబీవీ హుస్నాబాద్, అక్కన్నపేట, హుస్నాబాద్ బాలికల మైనారిటీ, ప్రభుత్వ బాలుర, బాలికల, జిల్లెలగడ్డ సాంఘిక సంక్షేమ, హుస్నాబాద్ మోడల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు , హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్,ప్రతినిధులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, కోడూరి శ్రీదేవి, ఉపన్యాసకులు అస్మా సహీన్, స్వాతి, అంజలి, వెంకన్న, అశోక్, నిర్మల దేవి, వెంకయ్య,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి సిబ్బందిని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు


వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 23 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 20న రాత్రి విధ్వంసం సృష్టించిన కోహెడ మండలం, చెంచల్ చెరువుపల్లి గ్రామానికి చెందిన జాగిరి ధనుష్ పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ధనుష్ తండ్రి జాగిరి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయనను బంధువులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ఈసీజీ తీసి అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకోకుండా కరీంనగర్ నుంచి వచ్చిన ధనుష్ ఆగ్రహంతో ఊగిపోయాడు. ఆసుపత్రిలోకి వచ్చిన ధనుష్ రిసెప్షన్, ఫార్మసీ విభాగాలపై దాడి చేసి అద్దాలను పగలగొట్టాడు. అంతేకాకుండా, విధుల్లో ఉన్న మహిళా నర్సులను ఉద్దేశించి ఇష్టమొచ్చినట్లు అసభ్యపదజాలంతో దూషించాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసుల విధులకు కూడా ఆటంకం కలిగించాడు. ఈ సంఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫిర్యాదు మేరకు నిందితుడు జాగిరి ధనుష్‌పై కేసు నమోదు చేయబడింది. అనంతరం అతడిని కోర్టులో ప్రొద్యూజు చేసినట్లు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి వివరించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్

### అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధికారిక ప్రకటన

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 22: రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఊహించని కీలక మార్పు జరిగింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా సీనియర్ నేత, టీపీసీసీ సభ్యులు సంగీతం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ నియామక ఉత్తర్వులను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ఎం.పి. అధికారికంగా జారీ చేశారు. ఈ నియామకంతో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలోనూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ఉధృతం చేయడంలోనూ సంగీతం శ్రీనివాస్ గత సేవలను, ఆయనకున్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

సంగీతం శ్రీనివాస్ గతంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా పనిచేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక పోరాటాలను, ఆందోళన కార్యక్రమాలను ముందుండి నడిపించారు. నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తడంలో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంలో ఆయనకు మంచి పేరుంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సంతకంతో ఉత్తర్వులు వెలువడగానే, జిల్లా నాయకత్వం, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో డీసీసీ అధ్యక్ష పదవికి రేసులో పలువురు నేతలు ఉన్నప్పటికీ,



శ్రీనివాస్ వైపు అధిష్టానం మొగ్గు చూపడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో మరింత దూకుడుగా పనిచేసి, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు కీలక పోరాటాల్లో విజయాలు సాధిస్తుందని కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్కి, టీపీసీసీ అధ్యక్షుడికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నా కృతజ్ఞతలు. జిల్లాలోని ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని పోయి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను" అని అన్నారు.

# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

**మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లిలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ**



బోయినపల్లి ( వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 22: అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లి రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.

సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు. చీరల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ మహిళా సంఘాల సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం జయసుధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ( శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన )ను విజయవంతం చేయండి

**సన్నాహక సమన్వయ సమావేశం లో జిల్లా విద్యాశాఖాధికారిణి బి నాగలక్ష్మి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 22బీ నవంబర్ 25,26,27 తేదీలలో మూడు రోజుల పాటు సెయింట్ మేరీస్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తగూడెం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను నిర్వహించనున్నట్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి కోరారు. శనివారం సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయడానికి గాను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో పలు రకాల కమిటీ లను వేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చైర్మన్ గాను, జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి కన్వీనర్ గాను, కో కన్వీనర్ లుగా జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్ తో పాటు జిల్లా స్థాయి అధికారులు ప్రభుత్వ పరీక్షల అధికారి ఎస్ మాధవరావు, జిల్లా డి సి ఈ బి అధికారి బి నీరజ, జిల్లా మానిటరింగ్ అధికారులు నాగ రాజ శేఖర్, అన్నామణి , సతీష్, సైదులు. కిరణ్ లు ఎక్సక్యూటివ్ మెంబెర్ లు గా వ్యవహారిస్తారని తెలిపారు. సైన్స్ ఫెయిర్ పలు రకాల కమిటీలకు పలు మండలాల నుండి సీనియర్ ప్రధానోపాధ్యాయులు కన్వీనర్స్ గాను, సీనియర్ ఉపాధ్యాయులు కో కన్వీనర్ లు గాను ఉంటారని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు జరిగే ఈ సైన్స్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లు చేయాలనీ కమిటీల బాధ్యులను తధనుగుణంగా కృషి చేయాలనీ కోరారు. 7 రకాల థీమ్స్ ( అంశాలు ) లతో ఈ సైన్స్ ఫెయిర్ జరుగుతుందని, ప్రతి పాఠశాల నుండి నమూనా లతో విద్యార్థులు పాల్గొనేలా ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు మరింత గా కృషి చేయాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో సైన్స్ అధికారి సంపత్ కుమార్, మాధవరావు, నాగరాజ శేఖర్ , సైదులు , సతీష్, లక్ష్మి బాలాజీ, సత్యనారాయణ, మీడియా ఇంచార్జ్ షేక్ దస్తగిరి సమస్త కమిటీ ల బాధ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి పాఠశాలలో ఘనంగా శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-22 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ డాక్టర్ పి అశోక్ కుమార్ పురోహితులు పుసాల నాగరాజు శర్మ చే విగ్రహ ప్రతిష్టాపన పాఠశాల ప్రాంగణం లోని విఘ్నేశ్వర మండపం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి అశోక్ కుమార్ ఏఏపీసి ఛైర్పర్సన్ ఎ, గౌతమి, ఉపాధ్యాయులు జయప్రద, ఆరుణ, వెంకటేశ్వర్లు, రవిప్రసాద్, విద్యావాలంటీర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచ పరివర్తన్‌తో సమాజంలో పరివర్తన

**గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్**



కరీంనగర్,నవంబర్ 22(వాయిస్ టుడే):శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని,పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు,చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి,పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు,ఆర్ఎస్ఎస్ బాధ్యులు పూజలు నిర్వహించి,గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి,పాక సత్యనారాయణ,డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని,నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు.సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమాజంలో పెరిగిందన్నారు.ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత,కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ,సంస్కృతి, సాంప్రదాయాలు,పౌర నియమాలు అనే ఐదు విషయాలు,ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు.ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటనతో కొనసాగిస్తుందన్నారు. సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషికి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.



## అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి

**చీరల పంపిణీలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**

మానకొండుర్,నవంబర్ 22(వాయిస్ టుడే):అతివలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీతో కలిసి ఆయన మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు.స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని,ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు.మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు.ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు.గత బీఆర్ఎస్ పాలనతో కాంగ్రెస్ పాలను బేరీజు వేసుకుంటే ప్రజలకు ఎవరి పాలన మంచిదో విదితమవుతుందన్నారు.ఇప్పటికైనా ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దని,అన్ని విధాలుగా మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్,మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,సాయిరి దేవయ్య,బోళ్ల మురళీధర్,మ్యాడ తిరుపతిరెడ్డి, వాల అంజుత్ రావు,నాగిశెట్టి రాజయ్య, కనుకం కుమార్,బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు, సహదేవ్,గొల్లెన కొమురయ్య,బి.శ్రీధర్,శ్రీకాంత్, మడుపు ప్రేమ్ కుమార్,కోంద్ర సురేష్, ఇర్ఫాన్, శ్యాంకుమార్,కవిత,దూలం దేవేంద్ర,తమిశెట్టి రాజేశ్,బుర్ర చంద్రాకర్ పాల్గొన్నారు.



## కరీంనగర్ టీఆర్పీలో చేరికల జోరు

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు.**

కరీంనగర్,నవంబర్22 (వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వివిధ విభాగాలలో భారీగా చేరారు.నూతన సబ్యులకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా నూతన సభ్యులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 96 శాతం ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీలు 4 శాతం ఉన్న అగ్రవర్ణాల జెండాలు మోసి,వారికి జేజేలు కొట్టి వారి కింద బానిసగా బ్రతికామని ఇక తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు ఏ రాజకీయ పార్టీ న్యాయం చేయదని హితవు పలికారు. అగ్రవర్ణాల పెత్తనాన్ని అణిచివేసి బీసీ రాజ్యాధికారాన్ని సాదించుకోవాలంటే బీసీలకు ఒక సొంత పార్టీ ఉండాలనే సృజనాత్మక ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీఆర్పీ పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు.పార్టీలో మాజీలకు అవకాశం లేదని తాజాలను మాత్రమే చేర్చుకుంటామని తెలిపారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్టంలో ఒక కొత్త రాజకీయ నాయకత్వాన్ని సృష్టిస్తామని తెలుపుతూ ఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీలు ముందుకు రావాలని ప్రధానంగా యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,జిల్లా కార్యదర్శి చాంద్ పాషా,టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్,ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్,టీఆర్పీ నాయకులు వాజిత్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్, పాల్గొన్నారు.

## యూనిటీ మార్చ్‌కి కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన నరెడ్ల ప్రవీణ్ రెడ్డి



కరీంనగర్,నవంబర్ 22(వాయిస్ టుడే):ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా దేశమంతటా భారత ప్రభుత్వం సంవత్సరం పాటు ఉత్సవాలు నిర్వహిస్తుంది.దీనిలో భాగంగా భారత ప్రభుత్వం దేశం నలుమూలల నుండి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో ఈ నెల నవంబర్ 23 నుంచి నవంబర్ 30 వరకు వారం రోజుల పాటు యూనిటీ మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి హుజురాబాద్ మండలం, చిన్నపాపయ్య పల్లె గ్రామానికి చెందిన యువ నాయకుడు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి ఎంపిక అయ్యారు.గతంలో నరెడ్ల ప్రవీణ్ రెడ్డి విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమించి, ప్రస్తుతం యువమోర్చాలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు.ఈ సందర్భంగా నరెడ్ల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ 23 నవంబర్ న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఈ యాత్ర ప్రారంభమై నాగపూర్, ఇండోర్ మీదుగా గుజరాత్ లోని ఐక్యతా విగ్రహం(స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) వరకు వేలాదిమందితో ఐక్యతా యాత్ర ముగుస్తుందని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముక్కలుగా ఉన్న దేశాన్ని, 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని,వారి స్ఫూర్తితో దేశమంతా ఐక్యతగా ఉండాలని,వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. గుజరాత్ లో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యి ఐక్యతా సందేశాన్ని దేశప్రజలకు ఇస్తారని తెలిపారు.భారత ప్రభుత్వం తరపున కరీంనగర్ జిల్లా నుంచి యూనిటీ మార్చ్ కి ఎంపిక చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ యార్డులో ఆధునిక వసతులు**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 22: కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కవర్ షెడ్ల నిర్మాణం రైతు ఎద్దుల బండి విగ్రహాల నిర్మాణం కోసం శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మెడికల్ సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఆధునిక వసతులతో మార్కెట్ యార్డులో పనులు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర, సన్నబియ్యానికి బోనస్, రైతుబంధు పథకాలు అమలు చేస్తూ రైతులను రాజులను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల ,ఏపీఓ ప్రణీత, ఎంపీఓ శ్రీధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి , మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాబు,రమేష్, సతీష్, శేఖర్ రెడ్డి,వెంకటేష్, అజయ్, ప్రదీప్, మహేష్, కొడగాని వెంకటేష్, సంభ లక్ష్మి రాజం, ఏనుగుల కనకయ్య, నాగుల వంశీ,ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, జోగు రవీందర్, జంగం అంజయ్య, రామిడి శ్రీనివాస్, ఉయ్యాల శ్రీనివాస్, కొమ్మనబోయిన సువిన్ యాదవ్,జంగ సత్యం, నల్ల మోహన్, బోయిని పరుశురాం, బొజ్జ మహేం దర్, పొత్తూరి మహేందర్, జలంధర్, లచ్చయ్య, తదితరులు ఉన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో చెత్త కాలిస్తే ఐదువేల జరిమానా

### అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 22 (వాయిస్ టుడే) గోదావరిఖని: చెత్తను కాల్చడం వలన పర్యావరణం పై దుష్ప్రభవం పడుతుందని ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను తగలబెట్టడం నేరమని ఇందుకు ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ళ అంజన్ కుమార్, నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు



## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంగాధర్,నవంబర్ 22 (వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురనగర్ లో కళ్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



## నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 22 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగిరి మండలం ఎనిమిదవ కాలనీలో భాస్కర్ రావు నగర్ లో నివసించే బండారి శ్రీనివాస్ మరణించగా ఆయన నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించడం జరిగింది . వారి సంస్మరణ సభను ఈరోజు వారి స్వగృహంలో స్పందన స్కూల్.లో ఓదెల అధ్యక్షతన సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారులు నూక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించి. వచ్చిన బంధుమిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించి నేత్రదాత ఆత్మశాంతికి మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. కుటుంబ సభ్యులు భార్య స్వర్ణలత, తల్లి నాగమణి, కొడుకులు నాగ సుప్రీత్ ,శివ సాకేత్ , బావమరిది వోడ్నాల రాజేంద్ర ప్రసాద్ , వారి పెదనాన్న బండారి రాజ రాజ మౌళిలకు అభినందన పత్రం అందించడం జరిగింది . శ్రీనివాస్ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ కుల బంధువులు పాల్గొని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు అభినందించారు. శ్రీనివాస్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా పట్టింపు లేని అధికారులు

### నిద్రావస్థలో ప్రభుత్వ వ్యవస్థలు

కరీంనగర్,నవంబర్ 22(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా కేంద్రానికి చుట్టూ ఉన్న వాగుల నుండి ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్న అధికారులు చూసి చూడనట్లు ఊడటం చూస్తే విస్మయం కలుగుతుంది.కరీంనగర్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న మానేరు నది పరివాహక ప్రాంతం కేబుల్ బ్రిడ్జి వద్ద నుండి రోజు ఉదయం వందలాది ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్ అధికారులు,రెవెన్యూ అధికారులు,పోలీసు అధికారులు ఎవరికి వారు తమకెందుకు అనే భావంతో ఉండటంతో,అక్రమ రవాణకు అడ్డు లేకుండా పోతోంది. ఇకనైనా అధికారులు మేల్కొని ఇసుక అక్రమ రవాణదారులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వందేమాతరం గీతం 150 సంవత్సరాల మహోత్సవం

### పాల్గొన్న మాజీ మేయర్, ఏమ్మెల్యే, మాజీ మేయర్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 22 : వందేమాతర గీతం నేటికీ 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సర కాలం పాటు వందేమాతర గీతాన్ని పూర్తి గా నాలుగు చరణాలు పడాలని దేశ ప్రజల కు పిలుపు ను ఇచ్చిన నేపథ్యంలో నగరంలోని 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాన్ని వీనస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో అలాగే కాలనీ వాసులతో కలిసి గీతాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా హాజరైన మాజీ ఏమ్మెల్యే మాజీ మేయర్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం మన దేశాన్ని వదిలి వెళ్ళిన తర్వాత వందేమాతర గీతాన్ని దేశ ప్రజలంతా ఆలపించి భారతదేశ ఔన్నత్యాన్ని చాటుకున్నారని, అన్నారు. తర్వాత కాలంలో వందేమాతర గీతం ఒక చరణానికి పరిమితమైందని, ఈ గీతం నాలుగు చరణాలతో కలిసి ఉందని రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ గ పిలుపుమేరకు ఈ గీతాన్ని పూర్తిగా నాలుగు చరణాలతో ఆలపించాలని పాఠశాల ఉపాధ్యాయులకు ఘంటాపదంగా చెప్పారు. అనంతరం విద్యార్థులకు స్వీట్ల పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా , వన్నాల వెంకట రమణ, జిల్లా నాయకులు బ్యాకం హరిశంకర్, మాచర్ల దీన్ దయాళ్, ఇనుముల అజయ్,కొంతం సంగీత్, శివనగర్ మండల అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, మండల నాయకులు దుస్స శ్రీధర్, నవీన్, బంక రాజ్కుమార్, మునుపటి ఎల్లయ్య, పతి జంపయ్య, మునుపటి నవీన్, జోగు మధు, కొండా మహేశ్వర్, మేడిశెట్టి శివకుమార్, ఆకారపు షేకర్, పుప్పాల శ్రీనివాస్, బల్లనే లోకేష్, భాను, దేశభక్తులు, కాలనీ ప్రముఖులు రాజు, గోపగాని శంకర్, వేల్పుల రమేష్, మహమ్మద్ రజియా సుల్తానా పాల్గొన్నారు. బొజ్జ మురళి, బోళ్ల యాదగిరి, సతీష్, హనంకొండ స్వామి, పెసారు వెంకన్న పాల్గొన్నారు.

## డీసీసీ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం

### నగర ప్రెసిడెంట్‌గా వైద్యుల అంజన్ కుమార్



కరీంనగర్, నవంబర్ 22(వాయిస్ టుడే):తెలంగాణలో రాష్ట్రంలో నూతన డీసీసీ అధ్యక్షులనుకాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్ ను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది.

## వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్బంగా వందేమాతరం గీతాలాపన



జమ్మికుంట నవంబర్ 21 (వాయిస్ టుడే): వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రోజు జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావుల ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలతో, మరియు విద్యార్థులతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి మరియు జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ అయాజ్ లు హాజరై మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించారని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన గోప్ప గీతం వందేమాతరం అని కొనియాడారు, వందేమాతరం గీతాన్ని బంకించంద్ర 5 చరణాలు రచించినా ఆనాటి కాంగ్రెస్ పాలకులు కొన్ని వర్గాల మెప్పు కొరకు రెండు చరణాలకు కుదించారని, నేడు జాతీయవాద ప్రభుత్వం మరియు జాతీయ వాదులు వందేమాతరం గీతం యొక్క స్ఫూర్తిని ప్రజలకు తెలిసేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, జిల్లా వందేమాతరం కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్ మరియు జిల్లా నాయకులు సంపత్ రావు, మల్లేష్, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హామీలు అమలు చేయాలని 24న ధర్నా

తొర్రూరు, నవంబర్ 22 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 3 సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. తొర్రూర్ లో మాస్ లైన్ ముద్రించిన కరపత్రం శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం, సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. గత సంవత్సరం వరి రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇవ్వటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. 3సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్నివిచల విడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 24న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాకు పిలిపి ఇవ్వటం జరిగిందన్నారు.ఈ ధర్నా జయప్రదానికి వివిధ వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు చింత నవీన్, మండల నాయకులు తండా నరేష్ , వెంకన్న, భాస్కర్, స్వామి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశా

### తొర్రూర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు



తొర్రూరు, నవంబర్ 22 వాయిస్ టుడే : తొర్రూర్ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు శనివారం కోర్టు తీర్పు అనంతరం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తొర్రూర్ సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని గతంలో సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సొసైటీలో రెండు కుర్చీలు తప్ప ఏమీ లేకుండా ఉన్న సొసైటీని నేడు నూతన బిల్డింగ్ తో పాటు గోదాం, వ్యాపారం కోసం ఫర్టిలైజర్ షాపును నిర్వహిస్తూ రైతులకు రెండు కొనుగోలు సెంటర్లు ఉన్న సొసైటీకి నేడు 25 కొనుగోలు సెంటర్లు ఉండే విధంగా కృషిచేసి రైతులకు ఎలాంటి లాభం లేకుండా యూరియా బస్తాలు 266 రూపాయలకే యూరియా బస్టాండ్ అందిస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు అన్నారు. తొర్రూర్ సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సొసైటీ చైర్మన్ హరి ప్రసాదరావును డైరెక్టర్లు శాలువాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో సీఈఓ వెలుగు మురళి, డైరెక్టర్లు జనార్దన్ రాజు, టికు నాయక్, మెరుగు ప్రకాష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలను నిర్మూలించాలి

తొర్రూరు, నవంబర్ 22 వాయిస్ టుడే : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు.బాల్య వివాహాల నిర్మూల చట్టంలో భాగంగా శనివారం డివిజన్ కేంద్రంలో బాల్య వివాహాలు నిర్మూలన నినాదాలు, బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టవిరుద్ధమని, బాల్యవివాహాలు చేసి బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి,మండల వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, వైద్యులు డాక్టర్ మీరాజ్, డాక్టర్ మానస,లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రెసిడెంట్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి,లయన్ వి.శారద,అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీదేవి, గౌస్య, సునీత, శోభ,నాగమణి,అంగన్వాడీ టీచర్లు, మండల లీగల్ సర్వీస్ సభ్యులు,ఆరోగ్య,పోలీస్ సిబ్బంది, ఆశ వర్కర్లు,ఏసిపియు, సఖి సభ్యులు, కళాశాల యాజమాన్యం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు పాడుబడ్డ భవనం.. నేడు రోజుకి 3 పెద్దాపెరేషన్ చేసే పేదల ఆసుపత్రి

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల సేవలు అమోఘం



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) : 3 సంవత్సరాక క్రితం పాడుబడ్డ భవనం లాగా ఉన్న చర్ల ఆసుపత్రి నేడు అన్ని వసతులతో నీరుపేద వారికి సంజీవనిలా మారింది. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సహకారం, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక శ్రద్ధ, భద్రాచలం శాసన సభ్యులు డా తెల్లం వెంకటరావు సూచనలు వెరసి చర్ల ఆసుపత్రి పరిసర ప్రజలతో పాటు పక్కనున్న ఛతీస్ఘడ్ ప్రజల మన్ననలు సైతం పొందుతోంది. కేవలం ఒక సంవత్సర కాలంలో అంచలంచలుగా ఎదుగుతూ కేవలం ఎంబీబీఎస్,డెంటల్ డాక్టర్స్ తో నడిచిన ఆసుపత్రి నేడు నలుగురు స్పెషలిస్ట్ డాక్టర్స్ తో సేవలు అందిస్తోంది. మారుమూల ప్రాంత మైనా నేపథ్యం లో ప్రత్యేక శ్రద్ధ వహించినా జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ఆసుపత్రి కి కావాల్సిన స్పెషలిస్ట్ వైద్యులు, మౌలిక సదుపాయాలు, డయాలిసిస్ సేవలు, పోస్ట్ మార్టమ్ సేవలు, సానిటేషన్ సేవలు, ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, జనరేటర్ ఏర్పాటు కి జిల్లా మంత్రులు,స్థానిక శాసనసభ్యుల సమన్వయం తో ఏర్పాటు చేశారు. ఈ సదుపాయాలతో స్థానికులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. నాడు డయాలిసిస్ కోసం, ప్రసూతి సేవలు,కుటుంబ నియంత్రణ సేవలు, పోస్ట్ మార్టెం సేవల కోసం భద్రాచలం వరకు అరవై కిలోమీటర్లు ప్రయాణించినా రోగులు నేడు స్థానికంగానే సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం పదహారు మంది డయాలిసిస్ రోగులు చికిత్స పొందుతున్నారు. నేడు ఒక రోజే 3 పెద్దపరేషన్ లు జరిగాయి అంటేనే ఆసుపత్రి పట్ల ప్రజల నమ్మకం తెలుస్తుంది. ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యుడు రవి కుమార్, మత్తు డాక్టర్ శివ రామ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రామ్ ప్రసాద్ సమన్వయంతో ఆపరేషన్ కాగా రోగులు ఆపరేషన్ అనంతరం క్షేమంగా ఉన్నారు. పిల్లల వైద్య నిపుణులు కూడా అందుబాటులో ఉండడం , నిన్న రాత్రి వనవాసి హాస్టల్ విద్యార్థులకు తీవ్ర గొంతునొప్పి,జ్వరం తో వచ్చిన పిల్లలను రాత్రి పూట కూడా చికిత్స చేయడం తో ఆసుపత్రి సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 10 కోట్ల తో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు ప్రారంభమైన నేపథ్యం లో త్వరలోనే నూతన భవనం తో మరింత సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది.